క్లుప్తంగా

నిత్యాన్నదానానికి విరాళం



ఆలయ అధికారులకు విరాళమిస్తున్న గుంటూరు జిల్లా వాసులు

కాణిపాకం(యాదమరి) : కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో నిర్వహిస్తు న్న నిత్యాన్నదానం కార్యక్రమానికి బుధవారం గుంటూరు జిల్లా తాడేపల్లెకు చెందిన సుబ్బా రెడ్డి రూ.లక్ష విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు వారికి అందజేశారు. కార్యక్రమం లో ఆలయ సూపరింటెండెంట్ కోదండపాణి, ఇన్‌స్పెక్టర్ బాలాజీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు గడప గడపకు..

చిత్తూరు కార్పొరేషన్: నగరంలోని 40వ డివిజన్ కైలాసపురంలో గురువారం గడపగడ పకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించ నున్నారు. స్థానిక పరమేశ్వరి ఆలయంలో ఉదయం పూజలు చేసి 7 గంటలకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కార్యక్రమాన్ని ప్రారంభిం చనున్నారు. ఇందుకు సంబంధించి ఎమ్మెల్యే కార్యాలయం నుంచి బుధవారం వెలువడిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఎస్ఐగా సుధాకర్‌రెడ్డి



తవణంపల్లె: తవణం పల్లె ఎస్ఐగా పీవీ.సుధా కర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరిం చారు. గంగవరం నుంచి ఆయన ఇక్కడికి బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ ప్రసా ద్‌ను చిత్తూరు-2 టౌన్‌కు బదిలీ చేశారు.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ

బైరెడ్డిపల్లి: మండలంలోని కమ్మనపల్లె గురు కుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ సాయిలీల తెలి పారు. ఈ మేరకు బుధవారం ఎమ్మార్సీ కార్యా లయంలో పోస్టర్లను ఆవిష్కరించారు. 5వ తరగతిలో ప్రవేశాలకు ఈనెల 24వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మే 20న జిల్లా కేంద్రంలో ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ కుమార స్వామి, ప్రిన్సిపల్ శోభ పాల్గొన్నారు.

లక్ష్యాన్ని అధిగమించిన పలమనేరు మైనింగ్‌శాఖ

పలమనేరు: గ్రానైట్ పన్నుల వసూళ్లలో పల మనేరు మైనింగ్‌శాఖ నిర్దేశించిన లక్ష్యానికంటే అధికంగా సాధించినట్లు స్థానిక మైనింగ్ ఏడీ వేణుగోపాల్ బుధవారం తెలిపారు. 2021-22 ఏడాదికి సంబంధించి స్థానిక మైనింగ్ ఏరియా పరిధిలో మేజర్ మినరల్స్, మైనర్ మినరల్స్‌కు గ్రానైట్, రోడ్‌మెటల్, జరిమానాలు, డిపాజి ట్లు, తాత్కాలిక పర్మిట్లు, సీజ్‌లు తదితరాలకు ప్రభుత్వ లక్ష్యం రూ.5.97 కోట్లుగా ఉందన్నారు. అయితే తమశాఖ రూ.7.87 కోట్లను వసూలు చేసి 131 శాతం సాధించిందని తెలి పారు. ఇందుకు కృషిచేసిన అధికారులు, సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇక 2022-23 ఏడాదికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యం రూ.9.05 కోట్లు కాగా ఇప్పటి వరకు రూ.6.82కోట్లను సాధించి నట్లు పేర్కొన్నారు.

వలసల నివారణకే ఉపాధి పనులు



గ్రామసభలో మాట్లాడుతున్న పీడీ గంగాభవాని

రొంపిచెర్ల: గ్రామాల్లో వలసలను నివారించ డానికే ఉపాధి హామీ పనులు కల్పిస్తున్నట్లు పీడీ గంగా భవాని అన్నారు. రొంపిచెర్ల ఎం పీడీఓ కార్యాలయ అవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక గ్రామసభను నిర్వహిం చారు. కూలీలకు అనువైన చోట పనులు కలి ్పంచేలా చూస్తామని తెలిపారు. చేసిన పను లకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తామని చెప్పారు. ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ..2021-22 సంవత్సరానికి 1647 పనులకు రూ.15.97 కోట్లు, 2022-23 సంవత్సరానికి 1710 పనులకు రూ.24.54 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. దీనిపై సామాజిక తనిఖీ చేసి రూ.2,011 రికవరీ చేశామని అధికారులు తెలిపారు. పింఛన్ల మంజూరులో ఎలాంటి అవకతవకలు జరగ లేదని డీఆర్‌పీలు తెలిపారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు రెడ్డీశ్వర్ రెడ్డి, ఎంపీడీఓ రాజేంద్ర, డీవీఎం భాగ్యలక్ష్మి, అబుడ్స్‌మేన్ పద్మజా, ఏపీడీ శ్రీనివాసులు, ఏపీఓ బాల మురళి, ఎంటీటీసీలు రమణమ్మ, లక్ష్మి, విజ యశేఖర్, సర్పంచ్‌లు హేమలత, జీవలత తదితరులు పాల్గొన్నారు.

మోగుతున్న డేంజర్ బెల్స్..

మరోసారి కోవిడ్ మహమ్మారి కలవర పెడు తోంది. నగరం నుంచి పెద్ద సంఖ్యలో రాకపో కలు ఉండే పొరుగు రాష్ట్రాల్లో భారీగా కేసులు సంఖ్య పెరుగుతోంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. జిల్లాలో కోవిడ్ కట్టడికి చర్యలు చేపడుతోంది. కరోనా పరీక్షలు విధిగా చేయాలని ఆదేశాలు జారీ చేసింది. కోవిడ్ వ్యాప్తి వెనుక ఒమిక్రాన్ వేరియంట్ ఎక్స్‌బీబీ 1.16 ఉందని పెరిగిన ఇన్ఫెక్టివిటీ తీరును బట్టి వ్యాప్తి మరింత పెరిగే అవకాశం ఉందని వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తం చేసింది.

- కోవిడ్ కేసులు పెరుగుతుండడంతో అప్రమత్తమైన ప్రభుత్వం
- రెండు రోజులపాటు జిల్లాలో మాక్‌డ్రిల్
- ఆస్పత్రుల్లో పడకలు, ఆక్సిజన్ బెడ్లు, మందుల నిల్వలపై ఆరా
- ముందస్తు ఏర్పాట్లను పకడ్బందీగా పర్యవేక్షిస్తున్న అధికారులు
- ప్రభుత్వానికి నివేదికలు సమర్పణ

చిత్తూరు రూరల్: యావత్ ప్రపంచాన్నే వణికించిన కోవిడ్ మళ్లీ ఇప్పుడు చాపకింద నీరులా విజృం భిస్తోంది. అందుకు తాజాగా నమోదు అవుతున్న కేసులే నిదర్శనం. అయితే ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆదేశాల మేరకు రాష్ట్రప్రభుత్వం అప్రమత్తమైంది. అన్ని జిల్లాల్లో అధికార యంత్రాంగాన్ని క్షేత్రస్థా యిలో పర్యటించి కోవిడ్ కేసులు పెరిగితే తక్షణ వైద్యం అందేలా చర్యలు చేపట్టింది. తాజాగా జిల్లాలో వెయ్యి కోవిడ్ పరీక్షలు చేయగా నాలుగు పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. విధిగా రోజుకు 50 పరీక్షలు చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉండడంతో జిల్లా అధికారులు ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తున్నారు. లక్షణాలు ఉంటే వెం టనే పరీక్షలు చేసి తగిన వైద్యం అందిస్తున్నారు.



జిల్లా ఆస్పత్రిలో మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు

ముగిసిన మాక్ డ్రిల్..

కోవిడ్ హాట్‌స్పాట్‌లను గుర్తించాలని ప్రభుత్వం సూచించిన నేపథ్యంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ, విధాన పరిషత్ అధికారులు కసరత్తు ప్రారంభిం చారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో అత్యవసర సంసిద్ధతను అంచనా వేయడానికి కేంద్రం సూచన లకు అనుగుణంగా జిల్లాలో మాక్‌డ్రిల్ నిర్వహిం చారు. సోమ, మంగళవారాల్లో చేపట్టిన మాక్ డ్రిల్‌లో అధికారులు తీవ్రమైన అక్యూట్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్ కేసులను పర్యవేక్షించడంతో మొదలు పెట్టి మౌలిక సదుపాయాలపై సమీక్షించారు. ఆస్ప త్రుల్లో పడకల లభ్యతతో పాటు ఆక్సిజన్, మం దుల నిల్వలను కూడా నిర్ధారించడంతో పాటు అన్ని వసతులు ఉన్నాయా ? లేదా అనే అంశాలపై పూర్తిస్థాయిలో పరిశీలన చేపట్టారు.

సర్వం సన్నద్ధం..

జిల్లాలో మూడు ఏరియా ఆస్పత్రులు ఉండగా, 45 బెడ్లు ఏర్పాటు చేశారు. అలాగే సీహెచ్‌సీలు ఏడు ఉం డగా మొత్తం 105 బెడ్లు, ఆక్సిజన్ బెడ్లు, ఇతర సౌక ర్యాలను సరి చూశారు. ప్రధానంగా జిల్లా ఆస్పత్రిలో మంగళవారం మాక్ డ్రిల్ జరగ్గా డీసీహెచ్‌ఎస్ బీఎస్‌కే నాయక్, నోడల్ ఆఫీసర్ వీరా అమర్‌నాథ్, డీఎంఅం డ్‌హెచ్‌ఓ ప్రకాశం, ఆస్పత్రి సూపరింటెండెంట్ అరుణ్ కుమార్, ఎపిడిమాలజిస్ట్ శ్రీవాణి ముందస్తు ఏర్పా ట్లను పూర్తి చేశారు. ఇక్కడ ప్రస్తుతానికి 50 బెడ్లు కేటాయించగా, అందులో 30 ఆక్సిజన్ బెడ్లు, 10 నాన్ ఆక్సిజన్ బెడ్లు, 5 ఐసీయూ బెడ్లు, 5 వెంటిలేటర్లను కేటాయించారు. ఒకవేళ కేసుల సంఖ్య పెరిగితే 500 వరకు బెడ్లు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేసి ఉం చారు. దీంతో పాటు ల్యాబ్‌ల పనితీరు, సిబ్బంది సం ఖ్యపై ఆరా తీశారు. 1000 ఎల్‌పీఎం సామర్థ్యంతో ఉన్న పీఎస్‌ఏ ప్లాంట్‌ను పరిశీలించారు. 10కేఎల్ సామర్థ్యం గల ఎల్‌ఎంఓ ప్లాంట్‌ను పర్యవేక్షించి, తప్పిదాలుంటే సరిచేయాలని సిబ్బందికి అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

సిద్ధం చేశాం..



కోవిడ్ వ్యాప్తిపై రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగానే స్పందించింది. వైద్య శాఖను అప్రమత్తం చేయిస్తోంది. అందుకు తగ్గట్టు తాము కూడా సిద్ధమయ్యాం. మాక్ డ్రిల్‌ను పగడ్బందీగానే నిర్వహించాం. ఆస్పత్రుల్లో అన్ని వసతులు, మందులు, మాత్రలు ఉండేలా చూస్తున్నాం. సిబ్బందితో పాటు అవసరమైన మేర పనిచేసేందుకు వైద్యబృందం ఉంది. కోవిడ్ వస్తే భయపడాల్సిన పనిలేదు. ప్రజలు కోవిడ్ జాగ్రత్త లతో బయటకు వస్తే మంచిది.

– బీఎస్‌కే నాయక్, డీసీహెచ్‌ఎస్, చిత్తూరు

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక



సామాజిక ప్రజావేదికలో పనులు పరిశీలిస్తున్న డ్వామా పీడీ గంగాభవాని

ఐరాల: జాబ్ కార్డుదారులందరికీ ఉపాధి పనులు కల్పించడంతోపాటు సకాలంలో వేతనాలు ఇచ్చి, సోషల్ ఆడిట్‌లో నమోదయ్యేలా చూడాలని జిల్లా డ్వా మా పీడీ గంగాభవాని ఆదేశించారు. బుధవారం ఎం పీడీఓ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ పథకం కింద 28 పంచాయతీల్లో 2021-22, 2022-23 సంవ త్సరాల్లో వివిధ పనులకు చేసిన రూ.17.82 కోట్ల వ్యయంపై సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిం చారు. 2021-22లో 1386 పనులకుగాను రూ.7.41 కోట్లు, 2022-23లో 2518 పనులకుగాను రూ.10.41 కోట్లతో పనులు చేపట్టారు. ఈ క్రమంలో రూ. 15 వే లు ఉద్యాన పంటల కొలతలు అవకతవకలు జరిగా యని గుర్తించి రికవరీ చేయాలని ఆదేశించారు. కార్య క్రమంలో డీవీఓ భాగ్యలక్ష్మి, అంబుడ్స్‌మెన్ పద్మజ, ఎస్‌ఆర్‌పీ భాస్కర్, ఎంపీడీఓ నిర్మలాదేవి, ఏపీఓ సం ధ్య, డీఆర్‌పీలు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

‘ఉపాధి’ లక్ష్యాలను అధిగమించండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ గౌరి

పూతలపట్టు: ఉపాధి హామీ పనులకు సంబం ధించి నిర్దేశించిన లక్ష్యాలను ఫీల్డ్ అసిస్టెంట్లు అధిగమించాలని ఎంపీడీఓ గౌరి ఆదేశించారు. బుధవారం తన కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెం ట్లకు సమావేశం ఏర్పాటు చేసి ఆమె మాట్లాడారు. మార్చి నెల కంటే ఏప్రిల్ నెలలో పనితీరు మెరుగ్గా ఉండాలన్నారు. పేట అగ్రహా రం, గౌడుగుచింత, వేనూతనపల్లె, తేనేపల్లె, వేపనపల్లె, బైటపల్లె పంచాయతీలలో ఫీల్డ్ అసి స్టెంట్ల పనితీరు సరిగా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి మెమోలు జారీ చేశారు. కార్యక్ర మంలో ఏపీఓ సౌభాగ్యవతి, జేఈ పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

గోశాలకు ‘లార్జ్ అనిమల్ లిఫ్టర్’ విరాళం

కాణిపాకం (యాదమరి): కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయకస్వామి గోశాలకు ‘లార్జ్ అనిమల్ లిఫ్టర్’ విరాళంగా అందింది. నెల్లూరు జిల్లా గూడూరుకు చెందిన అనురాధ 30మంది బృందంతో ఆలయం లో సేవలు చేసేందుకు వచ్చారు. గోశాలలో అనా రోగ్యంతో లేవలేక ఇబ్బందులు పడుతున్న పశువు లను లేపడానికి బుధవారం ఆమె తమ బృందంతో కలిసి లార్జ్ అనిమల్ లిఫ్టర్‌ను విరాళంగా ఇవ్వడం తోపాటు గోశాల సిబ్బందికి ఉచితంగా దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో ఏఈఓ ఎస్వీ కృష్ణా రెడ్డి, సూపరింటెండెంట్ కోదండపాణి, ఇన్‌స్పెక్టర్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



గోశాలకు లార్జ్ అనిమల్ లిఫ్టర్, సిబ్బందికి దుస్తులను అందజేస్తున్న గూడూరు భక్తుల బృందం

మిట్టపల్లెలో ఘనంగా ‘అర్జున తపస్మాన్’

బంగారుపాళెం: మండలంలోని మిట్టపల్లెలోని ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయ ఆవరణలో బుధవారం అర్జున తపస్మాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహాభారత యజ్ఞం లో భాగంగా సాయంత్రం అర్జున వేషధారి తప స్మాన్‌లో ఒక్కో మెట్టును పద్యాలు పాడుతూ అధిరోహించాడు. పై చివరికి చేరుకుని అక్కడ పూజలు చేసి నిమ్మకాయలు, వీభూది పండ్లు చల్లారు. వాటిని దక్కించుకునేందుకు భక్తులు ఎగబడ్డారు. పెద్ద సంఖ్యలో పరిసర గ్రామ స్తులు పాల్గొన్నారు.

మనం చేసిన అభివృద్ధిని వివరించండి




గుడిపాల: గృహసారథులతో సమావేశం నిర్వహిస్తున్న నాయకులు

గుడిపాల: జగనన్న చేసిన అభివృద్ధిని ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని వసంతాపురం సర్పంచ్ రజినీ కాంత్, సచివాలయ కన్వీనర్ రెడ్డప్ప అన్నారు. బుధవారం వసంతాపురం సచివాలయంలో గృహ సారథులు, వలంటీర్లతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగేళ్లలో ప్రతి ఇంటికీ జగనన్న ప్రభుత్వంలో చేకూరిన లబ్ధిని తెలియజేయాలన్నారు. అలాగే ఇం టి యజమాని అనుమతితో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించాలని సూచించారు. నాలు గేళ్లలో వారి కుటుంబానికి ఎంత మేలు చేశామని వారికి అర్థమయ్యే రీతిలో తెలియజేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం జగనన్న మేలు చేస్తున్నారని, పార్టీలు, కులాలు అనే తేడా లేకుండా సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుంద న్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

రామకుప్పం: ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురు గాయప డిన సంఘటన రామకుప్పంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. 89 పెద్దూరుకు చెందిన పవిత్ర తన సమీప బంధువైన మురుగేష్‌తో కలిసి బైక్‌పై రామ కుప్పం వస్తున్నారు. ఎదురుగా మరో ద్విచక్ర వాహనంపై వస్తున్న హరీష్ ఢీకొన్నారు. దీం తో పవిత్ర, మురుగేష్, హరీష్‌కు గాయా లయ్యాయి. వీరందరూ రామకుప్పం ఆస్ప త్రిలో చికిత్స పొందుతున్నారు.


పేదల కోసమే ఫ్యామిలీ డాక్టర్ సేవలు



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్

50 మందికి వైద్య పరీక్షలు


ఐరాల: మండలంలోని వేదగిరివారిపల్లెలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ బుధవారం 104 వైద్య శిబిరంలో 50 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇళ్ల వద్దకే వెళ్లి రోగుల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శంక రమ్మ, పీహెచ్‌ఎన్ జీవకళ, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హె చ్‌పీ అరుణ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి వినయ్‌కుమార్

కృష్ణాపురంలో ‘ఫ్యామిలీ డాక్టర్’

తవణంపల్లె: మండలంలోని కృష్ణాపురంలో బుధ వారం నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమా నికి మంచి స్పందన లభించింది. మండల వైద్యా ధికారి డాక్టర్ వినయ్‌కుమార్ రోగులను పరీక్షించి నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ శారు. అలాగే గర్భవతులు, బీపీ, మధుమేహ వ్యాధిగ్రస్తు లకు పరీక్షలు నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్త లను తెలియజేశారు. కార్యక్రమాన్ని డీఈఓ విజయ లక్ష్మి తనిఖీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెం ట్లు సుబ్రమణ్యం రెడ్డి, శ్రీనివాసులు, ఏఎన్‌ఎం చాముండేశ్వరి, ఎంఎల్‌హెచ్‌పీ జ్యోత్స్న, ఆశావ ర్కర్లు అలివేలు, సావిత్రి, ద్రాక్షాయణి పాల్గొన్నారు.



దాసరాలపల్లె ఆరోగ్య ఉపకేంద్రంలో గ్రామస్తులతో మాట్లాడుతున్న వైద్యులు

దాసరాపల్లెలో..

యాదమరి: మండలంలోని దాసరాపల్లెలో బుధ వారం యాదమరి వైద్యులు ఫ్యామిలీ డాక్టర్ కార్య క్రమాన్ని నిర్వహించారు. రోగులను పరీక్షించి మందులు అందజేశారు. గ్రామాలలో 104 వాహనం ద్వారా వైద్య సేవలు నిర్వస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో వైద్యాధికారి అనిల్‌కు మార్ నాయక్, సీహెచ్‌ఓ లక్ష్మీనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం



దుర్గానగర్‌కాలనీలో ప్రజాభిప్రాయం సేకరిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



స్థానికులతో ఆప్యాయంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



గుడిపాల: నంగమంగళంలో ..

చిత్తూరు కార్పొరేషన్: నగరంలోని సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. మిట్టూరులో బుధవారం నిర్వహిం చిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే ప్రజా సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేశారు. ప్రభుత్వ పరంగా వారికి అందుతున్న లబ్ధిని తెలియజేసే బుక్‌లె ట్‌ను అందించారు. నిత్యం పథకాల ద్వారా ప్రజ లకు సంక్షేమం అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సంస్కరణల్లో భాగంగా అవినీతికి తావు లేకుం డా స్థానికంగా ప్రజలకు సేవలు అందిచడానికి సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చినట్లు గుర్తుచే శారు. ప్రతి 50 కుటుంబాలకు వలంటీర్‌ని నియ మించి, ఇంటి వద్దకే సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. డివిజన్ శివారు ప్రాంతంలో మం దుబాబుల ఆగడాలు ఎక్కువైపోయాయని స్థాని కులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం నీటి సమస్య ఉందని, ఖాళీ స్థలాల్లో పిచ్చిమొ క్కలు పెరిగి దోమలకు, విషపురుగులకు ఆవా సంగా మారాయని చెప్పారు. కాలువలు సకాలం లో శుభ్రం చేయడం లేదని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ఉన్ని, కమిష నర్ అరుణ, చుడా చైర్మన్ పురుషోత్తంరెడ్డి, మొద లియార్ కార్పొరేషన్ డైరెక్టర్ జ్ఞానజగదీష్, జిల్లా ప్రచార కార్యదర్శి రాజా నాయకులు రమణ, అం జాద్ పాల్గొన్నారు.

నగరంలో..

చిత్తూరు కార్పొరేషన్: నగరంలోని పలు ప్రాం తాల్లో జరుగుతున్న జగనన్నే మా భవిష్యత్ కార్య క్రమంలో బుధవారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివా సులు పాల్గొన్నారు. మాపాక్షి, అనుప్పల్లె, రెడ్డి గుంట, దుర్గానగర్‌కాలనీ, మసీదుమిట్ట, గిరిం పేట డివిజన్లలోని ప్రజలతో ఆయన మమేకమ య్యారు. ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ధిని వివ రిస్తూ, అనంతరం వారి నివాసాలకు స్టిక్కర్లు అతి కించి, ప్రజాభిప్రాయం సేకరించారు. కార్యక్ర మంలో డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ రాహుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుడిపాలలో..

గుడిపాల: మండలంలోని నంగమంగళం, గట్రా ళ్లమిట్ట, మొగరాళ్లపల్లె, మరకాలకుప్పం తదితర పంచాయతీల్లో బుధవారం జగనన్నే మా భవి ష్యత్ – మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసా రథులు, సర్పంచ్‌లు, నాయకులు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పొందిన సంక్షేమ పథ కాల లబ్ధిని వివరించారు. అనంతరం కుటుంబ యజమానుల అనుమతి మేరకు ఇళ్లకు మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం



ఎగువ తవణంపల్లెలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

– పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

తవణంపల్లె: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైఎ స్సార్ సీపీ ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. బుధవారం మండలంలోని ఎగువ తవణంపల్లె పం చాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. గ్రామాల్లో ఇంటిం టికీ వెళ్లి మాట్లాడారు. పథకాల లబ్ధి ఏమేరకు పొం దారో లబ్ధిదారులకు వివరించారు. గత టీడీపీ పాల నలో ప్రజలు పడిన ఇక్కట్లు, ప్రస్తుత ప్రభుత్వం పాలనలో ప్రజలు పొందుతున్న మేలును వివరిం చారు. 2024లో జరిగే ఎన్నికల్లో మరోసారి వైఎ స్సార్ సీపీకి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్ర మంలో ఎంపీడీఓ హరిప్రసాద్ రెడ్డి, తహసీల్దార్ సుశీలమ్మ, ఏఓ ప్రవీణ్, ఏపీఎం లలిత, ఏపీఓ రవి, మండల సచివాలయ కన్వీనర్ హరికృష్ణారెడ్డి, మం డల పార్టీ కన్వీనర్ సిద్ధంపల్లె హరిరెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ పట్నం ప్రతాప్ రెడ్డి, ఐరాల మం డల పార్టీ కన్వీనర్ బుజ్జిరెడ్డి, పార్టీ నాయకులు గాం ధీబాబు, కిషోర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, సురేష్ బాబురెడ్డి, పరమేశ్వర రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, విజయకుమార్ రెడ్డి, మురుగన్ తదితరులతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా పథకాలు



యాదమరి : మాదిరెడ్డిపల్లెలో లబ్ధిదారులకు అందిన పథకాలను చూపుతున్న నాయకులు



పూతలపట్టు : పి.కొత్తకోట పంచాయతీలో..

యాదమరి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పార్టీలకతీ తంగా అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలు ఇస్తోందని జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి అన్నా రు. బుధవారం ఆయన మండలంలోని పలు గ్రామాలలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి పథకాలు లబ్ధి పొందిన వారితో మాట్లాడారు. అనంతరం వారి ఇంటికి, వారి సెల్‌ఫోన్‌లకు స్టిక్కర్లు అంటిం చారు. రాబోవు ఎన్నికలలో కూడా వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీ సీలు, సర్పంచ్‌లు, నాయకులు మనోహర్ రెడ్డి, మనోహరన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే జగనన్నను గెలిపిస్తాయి

పూతలపట్టు: సంక్షేమ పథకాలే జగనన్నను గెలిపి స్తాయని పి.కొత్తకోట సర్పంచ్ పద్మజారాణి అన్నారు. బుధవారం మండలంలోని పి.కొత్తకోట పంచాయతీలో జగన్ననే మా భవిష్యత్తు కార్యక్ర మాన్ని నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి మాట్లాడారు. ప్రజలు పొందిన పథకాల లబ్ధిని తెలి యజేశారు. అనంతరం వారి తలుపులకు స్టిక్కర్లను అంటించారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, అమర్నాధరెడ్డి, నాగరాజ, సోషల్ మీడియా కన్వీనర్ నవీన్, సచివాలయ కన్వీనర్ రాజేష్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, వెంకటరెడ్డి తదిత రులు పాల్గొన్నారు.



బంగారుపాళెం : కరపత్రాలను అందజేస్తున్న వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, సర్పంచ్ దీప్తిరెడ్డి

మొగిలి వెంకటగిరిలో..

బంగారుపాళెం: బడుగు బలహీన వర్గాల అభ్యున్న తి, సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి పాటు పడుతున్నారని వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి అన్నారు. మండలంలోని మొగిలి వెంకటగిరిలో బుధవారం సాయంత్రం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని సర్పంచ్ దీప్తిరెడ్డితో కలసి నిర్వహిం చారు. ఇంటింటికీ వెళ్లి జగన్ పాలనలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను గురించి తెలియ జేశారు. ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న జగన న్నను మళ్లీ గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్ ర్యాలీ రేపు

పుంగనూరు: పట్టణంలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆర్‌ఎస్‌ఎస్ ఖండ వ్యవస్థాపకుడు వినాయక్‌ఖండ తెలిపారు. బైపాస్‌రోడ్డులోని జేఎండీ కల్యాణ మండపం నుంచి బస వరాజ బాలుర జూనియర్ కళాశాల వరకు సమారోప్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. హిందూబంధువులు, సంఘ ప్యాంట్, తెల్ల చొక్కా, పట్కా, టోపీ, పదవేష్ తీసుకుని హాజరుకావాలన్నారు.